# కొలంబియా గొడుగు

" వెంకి

నేను మాంచిక్లిష్టపరిస్థితుల్లో ఉన్నప్పటి విషయం కీటకం, తాను సీతాకోకచిలుక కావొయ్యేటప్పుడు ఆకునుఒదిగి గూడుకట్టు కునిచుట్టూ, నిద్రిస్తుందిఅని అంటారు. నిద్రావస్తలో ఆహారంసంగతి దేవుడికేతెలుసు

ఇన్నాళ్ళుగా జాగ్రదావస్తలో ఉన్న నాకు కూడా మోక్షం కనుపించటంలేదు. కదలిక అసలే లేదన్నమాట రోజూ ఎంతోమందిని మాస్తాను నన్నూ ఎంతోమందిచూస్తారు ఆఫీసర్లలాగా, కట్టు—జుట్టు వేషంతోవచ్చిన వాళ్ళనుచూస్తే నిజంగా నాకు కదలాలని పిస్తుంది నోరూరించి అట్టే వెళ్ళిపోతారు. ఆ విషయంలో కసికూడా పుట్టటంకద్దు

రాత్రి తొమ్మిదిగంటలయింది అంటే మళ్ళీ నేనూ నాచీకటికూపం. .ఆవిషయంలో 'పతంగెబ్రదర్స్'ను నిందించవలసిన భారం నాది

అండమాన్ జీవితమే ఆహ్లాదకరమని పిస్తుంది నాకళ్ళకు ఎన్నాళ్ళకూ మోక్షంలేదు నిజంగా దేవుణ్ణి శిక్షింపవలసిన రోజులు వచ్చినయ్యేంటే ఆశ్చర్యంలేదు లైట్ల ముందర కళకళలాడుతున్న నా ముఖ కవళికలు, ముఖవర్చస్సు కొంతమందిని ఆకర్షిస్తుందిగాని, దగ్గిరికివచ్చి నా విషయం కనుక్కొని భరించలేమని వెళ్ళిపోతారు .. పోయేటప్పుడు అదయినా సరిగ్గా చెప్పరు "ఆ మళ్ళీ వస్తాం"—ఈ మాటలే నాకు, అవతల వాళ్ళని చంపేద్దామా అన్నంత కోపాన్ని తెప్పిస్తయి

దొరలు — దొరలవలె ఉండాలని ప్రయత్నించే రెండోరకం దొరలు—వీళ్ళని చూస్తే అరికాలిమంట—

నాతోఉన్న ఇతరజీవాలన్నీ క్రమంగా కదలికను అనుభవిస్తూ, ప్రపంచంలో జొరబడటం చూస్తే నాకు ఉన్న అసూయ అంతా బయటపడుతుంది।

ఋతువన్నామారితే నాకేమన్నా మోక్షం కలుగుతుందేమో అని కాచుకుకూచున్నాను—

—ఋతువు మారిందనికాదుకాని, నాకు కదలికవస్తుందని ఘట్టినమ్మకం ఉండబట్టి నోరుతెరుచుకుని కాచుకు కూచున్నాను.

మొదట్లో దేవుణ్ణి నిందించాను పాపం। ఇప్పుడు నన్నునేను నిందించుకోవాల్సిన సమయంవచ్చింది ఎంతో మేలుచేశాడు మహానుభావుడు అందరినీ ఒకకంట కని పెడ్తూనేవుంటాడు।

నన్నుచూసి జాలిపడి నా అందాన్నిచూసి మురిసిపోయే, నన్నుతీసుకవెళ్ళి బాహ్య ప్రపంచం అంటే ఇది అని చూపించిన అతను నిజంగా భాగ్యవంతులలోచేరినవాడే (అతనికి అవసరంకూడా ఉండబట్టేగా మరి।)

అన్నివిధాల ఆయన మంచివాడే కాని ఒక్కటేలోపం

ఎక్కువగా నావెంట రావద్దు, ప్రపంచంలోఉండే సుఖం మరిగావు అప్పుడప్పుడు నా చేతులనుండి తప్పించుకుని ఎటన్నా వెళ్దామా అని ప్రయత్నిస్తున్నావ్ అదే నాకిష్టంలేదు

ఇహనించి ఒకసేగుర్తుపెట్టుకో ఎప్పుడో నాకు గుబులు మళ్ళినప్పుడుతప్ప, ఎప్పుడూ నిన్ను తీసుకవెళ్ళను నావెంట . నీవు చచ్చి 'గీ' పెట్టినా అంతే

అతని శిలాహృదయంనుండి బయల్పడిన బంగారు పలుకులు।

అవి నాకు ములుకుల్లాగా పనిచేసినయి. కోపం చల్లార్చుకుందామా అన్నా ఆరటం లేదు

ఒకరోజున ఆయన స్నేహితుడువచ్చాడు సరిగ్గా తొమ్మిదిగంటలకు ఆయన స్నేహితుణ్ణి ఇదివరకెప్పుడూ చూడలేదు

వాళ్ళిద్దరి సంభాషణ వింటున్నాను నా విషయంకూడా వచ్చింది నేను చెవులు మూసుకున్నానని అనుకున్నారేమో మరి. స్నేహితుడు ఎంతోపట్టుదలగా చెప్తున్నాడు నన్ను తనవెంట తీసుకవెళ్ళమని శిలాహృదయం మారుపలకలేదు సినిమాకు పోయే ప్రయత్నంలో ఉన్నారు నేనూ తయారైనాను. వానదేవుడుకూడా సహాయం చేసే ప్రయత్నంలోఉన్నాడు ఈయనమటుకు సంశయిస్తున్నారు

చివరకు నాకోరిక సఫలీకృతమయింది —'ప్లాజా' థియేటరుట ఎంచక్కాగా వుందని ఇంగ్లీషు సినిమాలకు పోవటం ఇదేమొదటిసారి 'పిక్చర్' ఆరంభంఅయినా నాదృష్టి బొమ్మలవైపుపోలేదు అక్కడకు వచ్చిన వ్యక్తులను, థియేటరు పంకాలు. గోడలు చూస్తున్నాను అంతా విచిత్రంగా వుంది. అప్పుడప్పుడు నాబుజాలమీద చెయ్యి వేసి చూస్తున్నాడీయన. నాకు నవ్వును ఆపుకున్నాను నాకున్న నవ్వులో లీనమయిపోయింది

సినిమాకూడా అయిపోయింది లైట్లు వెలిగినయి. అందరూ ఒక్కనిముషం పాటు నిల్చున్నారు. ఒక్కొక్కరే ముందు కదలిపోతున్నారు. నేనిక్కడేవున్నాను ఈయన కూడా గుంపులలో కలసిపోయినా . మళ్ళీ వెనక్కుతిరిగి రానుకూడారాలేదు అందరు

ఎక్కడా వుండవు! కాని మాటలురాని పిల్లాడికి కూడా అర్థమయ్యే విషయంకూడా వారికి అర్థం కాకుండా పోయింది నాకదే అప్పుడప్పుడు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ ప్రయాణికులింత తెలివితక్కువ ఎందకయిపోతారా అని!—అధికంగా మాటాడినందువలన జీవితంలో విసుగుదల తగ్గిపోతుందా? అలాగే బుద్ధిహీనతను!

"ప్రయాణికులు చేసుకునే వాదన అంతా వింటున్నాను, మంటల్ని చూస్తూ యింతలో ఒకామె కేకవెయ్యడం ఆరంభించింది

'అయ్యో అందులో మనుష్యులున్నారు గాబోలు!' "ఎంత పిచ్చిమాట! పడవలెప్పుడూ మనుష్యులు లేందీ సముద్రంలోకి వెళ్ళనేలేవు. అని ఆవిడ అప్పుడు కనిపెట్టింది

మళ్ళా అరుస్తూంది

'వాళ్ళనెలాగేనా రక్షించాలి!'

"దీనిమీద మరికొంత వాదన జరిగింది కొందరి అభిప్రాయంలో మేము వెంటనే వెళ్ళాలని, మరికొందరు కొంత వ్యవహారం తెల్సినవారు, మేము యింకా రక్షణకై వెళ్ళకుండా వుండడం మాకు ధర్మముకాదు అని నిర్ణయిస్తున్నారు కాని ఆవిడమాత్రం రెండిటినీ మించిపోయింది అంతా ఏకగలభా చేస్తూ కొందరపెట్టేస్తూంది—ఆ తర్వాత ఆవిడగురించి కనుక్కుంటే ఆమె కార్సునుండి జపాన్ వెళ్తూంది టోకియోలోవున్న తన సోదరిని చూచేందుకున్నూ, రెండోకారణం గుండెల్లోక్షయ జబ్బు సరే ఆవిడకు భరించరానిదై అయిపోయింది ఆ తగులడ్తున్న పడవలో వాళ్ళు తప్పకుండా రక్షింపబడాలని పట్టుపట్టి ప్రయాణికులందరిచేత కెప్టెన్‌కి ఒక డిప్యుటేషన్ లేవదీసే ప్రయత్నం చేస్తూంది కొందరామెకు అడ్డువెళ్ళారు అది చైనావాళ్ళపడవ అయివుంటుందని దానిలో చైనావాళ్ళు వుండివుంటారని ఆ మాట ఆవిడ్ని ఆపలేకపోయింది ఆ పిచ్చికేకలకి ఆగలేక ఓముగ్గురు కెప్టెన్‌దగ్గరకెళ్ళి మాటాడారు వాళ్ళని రక్షించడానికి వెళ్ళడంవల్ల మన ప్రయాణం ఆలశ్యమయిపోతుందని ఆయన చెప్తున్నా వినక ఆయన్నింకా భయపెట్ట నారంభించారు. న్యాయానుసారంగా ఒక పడవవాళ్ళు ప్రమాదంలోవున్నప్పుడు మరొక పడవాళ్ళు రక్షించేందుకు తప్పకుండావెళ్ళాలని అలాచేయకపోతే ఆ సంగతి హాంగ్—కాంగ్ చేరగానే రిపోర్టుచేస్తామన్నారు

"ఆఖరకు వాళ్ళమాటేనెగ్గింది కెప్టెన్‌పడవ తిప్పాడు ఆ తగలడుతున్నపడవవేపు నడుపాడు ఆ చక్కని సముద్రంమీద కారుచీకట్లో మేమా పడవవేపు నడిపాం ప్రయాణికులంతా అసంతృప్తిపడ్డారు పడవవేగం తగ్గించనారంభించారు బాగా దగ్గరగావచ్చి చూస్తే అది ఒక చిన్న చైనాపడవే దానిచుట్టూ రెండునావలు తిరుగాడుతున్నాయి. నావలనిండా మనుష్యులున్నారు. కేకలేస్తున్నారు గోలచేసి పిలుస్తున్నారు పడవమీద యింకా ఒక్కడు మిగిలివున్నాడు సన్నగా పొడుగ్గా నిలబడి వున్నాడు ఆ మంటలమధ్య కదలిక ఏమాత్రం లేకుండా నిప్పు తీక్షణంగా మండుతూంది డెక్ ఆ మంటలోంచి కనబడ్డం కష్టంగావుంది జెండా కొయ్యలు రెండూ కొరివిల్లా వెలుగుతున్నాయి, మంటలు పడవమీదకు యింకా యింకా ప్రాకుతున్నాయి కాని ఆ మానవుడుమాత్రం ఏమీ కదలకుండా కాపలాకి నియమింపబడ్డ 'సెంటినల్' లా నిలబడ్డాడు ప్రతిఒక్కడూ చక్కగా చూడగలడు

"కొందర్ని మా పడవలోకి తీసుకున్నాం ఓ ముగ్గురుమాత్రం భయంవల్ల నీటిలోకిదూకి మునిగిపోయారు మిగిలినవాళ్ళు తమ కెప్టెన్ యింకా పడవమీద వుండిపోయాడని చెప్పారు అతడా తగులడుతున్న పడవతోపాటు తనూ తన సామాగ్రితో ఆహుతి అయిపోదామని నిశ్చయించుకున్నాడుట మా ప్రయాణికులంతా ఆయన్ని గట్టిగా కేకవేసారు "నీటిలోకి గెంతేవయ్యా, బాబూ! నిన్ను మేము రక్షిస్తాం!" కాని అతడా మాటలేవీ విన్నట్టులేదు మేమూ మరేమీ చేయలేకపోయేం అంతకన్నా ఏంచెయగలం? మాకు మరధికంగా అవకాశంలేదు అతగాడి మొండితనాన్ని చూస్తూవుండడానికి అవతల మా కెప్టెన్ విజిల్‌మీద విజిల్ వూదుతూన్నారు తిరిగి వచ్చేయమని యిక మంటలు పడవ మధ్యభాగంలోకికూడ ప్రవేశించేయి మేమంతా చూస్తుండగా ఆ కెప్టెన్ మీదకిలేచి రెండుచేతులో ఖర్రపట్టుకుని నిప్పులోకి దూకేశాడు నీటిలోకి గెంతినట్టు

మేము చూసిన పనియొక్క అంతరార్థం ఒక్క ఆ చైనీయుడు చేసినదానిలోలేదు వాళ్ళ జాతిమొత్తం యొక్క లక్షణం అంత

వాళ్ళు తమ జాత్యోద్ధరకై స్వార్థాన్ని అంతగా పాటించరు అదిగాక అవమానానికి ప్రతీకారం ఆదేశపరిస్థితులబట్టి చూస్తే సామాన్యమైనది కాదు నిజానికి చెప్పాలంటే చైనాలో స్థితిగతులు ఎంతవరకు వచ్చేయంటే, పెద్దతరగతి ప్రజలు ఎక్కడైనా ప్రమాదకరంగా అగుబడ్డాదంటే వాళ్ళు లాట్స్‌వేస్తారు లాట్స్ ఎవరిమీద పడ్తే వారు గౌరవంగా జీవితాన్ని తమంతతామే అంతం చేసుకుంటారు ఎప్పుడేనా ఒక కుటుంబములో రెండో ఆడపిల్ల పుట్టిందంటే దానిని నదిలోపారేస్తారు యిద్దరు ఆడపిల్లల్ని ఒక యింట్లో పోషించలేరు.

"అయితే ఆ సంఘటన యొక్క ముఖ్యోద్దేశం వాడుచేసిన పనికన్నా ఆ క్షయరోగ సావిడిలో వుండిపోయింది ఆవిడ కెప్టెన్ దగ్గరకు పరుగెత్తి పడవనార్పేందుకు అనుజ్ఞ ఎందుకు యివ్వలేదని గోలచేసింది

ఆయన గంభీరంగానే సమాధానంయిచ్చాడు

'నేను ఫైయర్—యింజనను కానమ్మా!'

యింకా ఆమె అరుస్తోంది 'అక్కడొక మనుష్యుడు నాశనమయిపోయాడు!'

కెప్టన్ ఎంతో ప్రయత్నంచేసి ఆమెకు బోధపరచాలని చూశాడు అలాటిది వింతగావని ఎక్కడేనా అగ్నిప్రమాదాల్లో ఆపని జరుగుతూంటుందని. కాని ఆవిడ యింకా వదిలేటట్టులేదు

'నీకేమీ అర్థమయినట్టులేదు ఒక మనుష్యుడు ' "అంతా ఆవిడ్నిచూసి నవ్వుతున్నారు ఆమె ఒక చిన్న కుక్కపిల్లలా అందరదగ్గరకూ పరుగెత్తుతూంది 'ఒక మనుష్యుడు మనుష్యుడు!' అంటూ.

చూచేవాళ్ళకి కూడా చికాకువేసి వెళ్ళిపోయారు ఆమె 'డెక్' మీద అటూ యిటూ తిరుగుతూ ఆఖరకి ఏడ్వడం ఆరంభించింది ఒక మర్యాదస్థుడు, గొప్ప కుటుంబీకుడు ఆమెకు ఓదార్చడానికి వెళ్ళాడు—ఆయన పేరు జ్ఞాపకంలేదు

"జరగవల్సిందేదో జరిగిపోయింది!' అని ఆయన సమర్థిస్తున్నాడు.

"కాని అతణ్ణామె తోసేసిం ప్పుడు నేనేమయినా చెయ్యి చేసుకుందామనిపించింది ఆమె దగ్గర వెళ్ళి"

"కొన్ని బాలిడ్రయిన్—డ్రాప్స్ పుచ్చుకుంటారా! తెచ్చిపెట్తాను" అని అడిగాను

ఆమె నన్ను చూడకుండానే గొడవచేయ సాగింది

'ఈ మూర్ఖులు! ఎంత మూర్ఖులు!'

"యీమాట నాకొంచెం కష్టమనిపించింది

వెళ్ళిపోయినారు చిట్టచివరగాపోతున్న వ్యక్తి, వెనుదిరిగి ఎందుకో నావైపు చూశాడు నేను చెయ్యిపెట్టి పిలిచినట్టుగా వుందేమో ఆయనకు నాచెయ్యిని తనచేత్తో కలుపుకుని తనవెంట తీసుకవెళ్ళాడు

దోవలో నేనూ ఏంమాట్లాడలేదు.

పది పదిహేనురోజులు గడిచినయి ఎంతో ప్రేమతో చూసేవాడు నన్ను ఒకర్ని చూడనిచ్చేవాడుకాడు నన్ను చాలారోజుల వరకు ఇంట్లోనేవున్నాను అప్పుడే పాత స్నేహితుణ్ణి మరచినట్టుగాకూడా వుంది అప్పుడప్పుడు, పాతస్నేహితుడేనయం అక్కడేఉంటే బావుండేది, ఈయన ఎక్కడికీ తీసుకవెళ్ళడు కూడా——అని పశ్చాత్తాపపడేదాన్ని మనుష్యుల తత్వాలు ఇప్పుడు బాగాతెలిసివచ్చినయి

ప్రాణంఅయినా వదుల్తాడుగాని నన్ను మాత్రం దూరంగా ఉంటానికి (తన చేతుల నుండి) ఇష్టంలేదు

నాకు రెక్కలన్నాలేవు ఎగిరిపోవడానికి ఇంట్లోఎవ్వరూలేరు వంటరిగా కూచుని ఆలోచిస్తున్నాను నాలోకలిగిన ఈమార్పుకు కారణం. ఎక్కడికివెళ్ళినా నిలకడలేదు. పైగా నిస్వంతృప్తి అసలు నాజీవితమే ఒడుదుడుకుల్తో చేరింది జీవితమంటే ఎంతో కులాసాగా దిలాసాగావుంటుందని అనుకున్నను మొదట్లో. నాలో క్షణక్షణానికి ఈ మార్పులేమిటో అర్థంకాలేదు

కనులు మూసుకుందామన్నా మూతలు పడటంలేదు పట్టపగలు దిక్కుతోచకుండావున్న పరిస్థితుల్లోఉన్నాను నేనేమి ఆలోచిస్తున్నానో నాకేతెలియదు.

. ఎవరో ఓరగావేసిఉన్న తలుపును తెరచుకుని లోపలికివచ్చారు నాలో ఇది వరకున్న ఉత్సాహంలేదు. నాదగ్గరికి సమీపిస్తున్నకొద్దీ శరీరం కంపిస్తున్నది కళ్ళు ఘట్టిగా మూసుకున్నాను.. ఇంకోళ్ళచేతుల్లోకి పోతున్నాను అరుద్దామంటే నోరురాలేదు. బానిసబ్రతుకు జ్ఞాపకానికివచ్చింది ఎటో ఎటో పారిపోతున్న గుర్లగూబల రహదారి వంటిది నాజీవితం తనువే శాశ్వతంగా నప్పుడు నావిషయం——

నా దురదృష్టజీవితంలోని సంఘటనలు నేను ఇహ చెప్పదలచుకోలేదు.

ఆర్చేవారున్నారా ? తీర్చేవారున్నారా మరి?——

---

# ఎందుకు ప్రేమిస్తాను ?

శ్రీ భాస్కర్‌భట్ల కృష్ణారావు, బి. ఎస్. సి

నిన్నెందుకు ప్రేమిస్తున్నాననా, నీ ప్రశ్న?

నీ పెదిమెల్లోని అరుణారుణకాంతులు, నా హృదయకోరకాన్ని వికసింపజేస్తాయి——

అందుకే నిన్ను ప్రేమించేది.

నీ చల్లనిచూపులు, సూటిగా నా హృదయాంతరాళంలోకి చొచ్చుకొనివెళ్ళి నాలో, నివురుగప్పిన నిప్పుకుమల్లే కలకాలంనుండీ అణగారివున్న కరుణనీ, మానవత్వాన్నీ బొగరితంచేస్తాయి——

కే నిన్ను నేను ప్రేమించేది.

నీ చ. వ్వు, నాహృదయాన్ని కదిలించి, అనంతవిశ్వంలోని ఆనందాన్ని ఒక్కుమ్మడిగా ప్రోగుచేసి, నాదృష్టిపథంలో నిలుపుతుంది——

అందుకే నిన్ను నేను ప్రేమించేది.

నువు చిరునవ్వితే, నీనున్నని చెంపల్లో సన్నని గుంటలు పడుతాయి తదేకధ్యాన్నంగా ఆ చిరుగుంటల్ని చూస్తోవుంటే, ప్రపంచమంతా మిథ్య, నీ చెంపల్లోని ఆ వెన్నెలగుంటలే, పరమసత్యాలుగాతోస్తాయి——

ఈ ప్రపంచసత్యాల్ని తెలుసుకోవడానికే నేను నిన్ను ప్రేమించేది.

నీ దృగంచలాలు, తుషారాద్రిని జ్ఞప్తికితెప్పించే ఆ నీ దృగంచలాలు, నీలోని నిర్మలత్వాన్ని స్ఫురింపజేస్తాయి——

అందుకే నేను, నిన్నింతగా ప్రేమించేది.

నీవు నా కళ్ళల్లోకిసూటిగాచూచి, చివరికి ఆ కళ్ళల్లో కూడా నీ ప్రతిబింబాన్నేగాంచి, లజ్జాభరంచేత తలవాల్చిన నీ అపూర్వ సౌంధర్యం, నన్ను మంత్రముగ్ధుణ్ణిచేసి, జన్మజన్మాంతరముల, మన అవినాభావసంబంధాన్ని, మెరుపుకుమల్లే నాకళ్ళముందు, యిట్టే, మెరిపింపజేస్తుంది——

యిప్పుడైనాతెలిసిందా, నేను నిన్నెందుకు ప్రేమిస్తున్నానో?